# ధైర్యంగా ఉండు.. విజయం మనదే

- పుట్ట మధూకర్‌కు మంత్రి కేటీఆర్ భరోసా

మంథని, నవంబర్ 17: 'పుట్ట మధు ధైర్యంగా ఉండు.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అంతిమ విజయం మనదే' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ తెలిపారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాలకు వచ్చిన కేటీఆర్‌ను పుట్ట మధు కలిశారు. ఆయనకు పూలబొకెను అందజేశారు. ఆనంతరం కేటీఆర్.. మంథని నియోజకవర్గంలో ప్రచార తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సర్వే రిపోర్టులు మీకే అనుకూలంగా ఉన్నాయి.. రోజు రోజుకూ ప్రజల మద్దతు పెరుగుతుంది' అని తనతో చెప్పారన్నారు.


మంచిర్యాలలో కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

# ఆగం చేసిన కాంగ్రెస్‌ను తరిమికొట్టండి


అంతర్గాం : లింగపూర్‌లో మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్, పక్కన నారదాసు లక్ష్మణ్‌రావు

- వెలుగులు నింపిన బీఆర్ఎస్‌ను ఆదరించండి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- లింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం

అంతర్గాం, నవంబర్ 17: 'యాభై ఏండ్ల పాలనలో మన బతుకులను ఆగం చేసిన కాంగ్రెస్‌ను తరిమికొట్టండి..తొమ్మిదిన్నరేండ్ల పాలనలో వెలుగులు నింపిన బీఆర్ఎస్‌ను ఆదరించండి' అంటూ రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్గాం మండలంలోని లింగాపూర్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులిచ్చి ఆశీర్వదించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగమని చెప్పారు. 'హనుమంతుడి గుడిలేని ఊరు లేదు..ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదు' అంటే అతిశయోక్తికాదని వ్యాఖ్యానించారు. కార్పొరేషన్‌లో విలీనమైన లింగాపూర్‌ను తిరిగి పంచాయతీగా ఏర్పాటు చేయించానన్నారు. సీఎం కేసీఆర్ సబ్బండ జనులకు లబ్ధి కలిగేలా మ్యానిఫెస్టోనూ రూపొందించారని చెప్పారు. బీఆర్ఎస్ గెలిపిస్తే రైతుబంధు ఎకరాకు రూ. 16వేలు, రేషన్‌కార్డుదారులకు రూ. 5లక్షల బీమా, ఆసరా రూ. 5వేలు, సౌభాగ్యలక్ష్మి ద్వారా నిరుపేద మహిళలకు ప్రతినెలా రూ.3వేల భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారు.లింగపూర్ ఎస్సీ కాలనీకి ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ వచ్చేలా కృషి చేస్తానని ప్రకటించారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటేసి తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

### కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం: నారదాసు

నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతామన్నారు. ప్రజల కోసం పరితపిస్తున్న కోరుకంటి చందర్‌ను గెలిపించాలని కోరారు. తెచ్చుకున్న తెలంగాణను దోపిడీదారుల చేతుల్లో పెట్టవద్దన్నారు. ఏమాత్రం ఎమరుపాటుగా ఉన్న మళ్లీ గోసపోడాల్సి వస్తుందని హెచ్చరించారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చూడాలన్నారు. కార్యక్రమంలో అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మాజీ సర్పంచ్ ఆర్శనపల్లి మల్లేశ్వరీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఇరికిళ్ల పద్మా శంకరయ్య, నాయకులు తిరుపతి నాయక్, నిమ్మరాజుల సాగర్, ఆర్శనపల్లి రాజు, నిమ్మరాజుల రవి, కందుల సత్తయ్య, సాయి భూషణ్, ఆముల సరన్ పాల్గొన్నారు.

# మళ్లీ మనదే అధికారం

## పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దంపేటలో ముమ్మర ప్రచారం


కాల్వశ్రీరాంపూర్: పెద్దంపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి కి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్/పెద్దపల్లి నవంబర్17: 'పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగరడం పక్కా..తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం.' అని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తొమ్మిదన్నరేండ్ల పాలనలోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందని చెప్పారు. ఇమామ్‌లు, మౌజమ్‌లకు వేతనాలు ఇచ్చి గౌరవించిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దంపేటలో ప్రచారం చేశారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోను చూపుతూ ఓట్లు అభ్యర్థించారు. అలాగే గురువారం రాత్రి జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆయాచోట్ల మాట్లాడారు. చేపట్టిన పనులను చూసి కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనతీరుపై గ్రామాల్లో చర్చపెట్టాలని సూచించారు. కాంగ్రెస్‌కు అధికారమిస్తే రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని దుయ్యబట్టారు. ఇప్పుడు ఆ పార్టీ నాయకులు మాయమాటలతో నమ్మించి మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అభివృద్ధి చేసిన పార్టీని గెలిపించాలని కోరారు. త్వరలో మంత్రి మహమూద్ అలీ జిల్లా కేంద్రానికి రానున్నారని, పట్టణంలోని ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్, ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచులు ఓదెల రవి, బండ రవీందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, కాల్వశ్రీరాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ గరిగంటి స్వప్న, వైస్ ఎంపీపీ జూకంటి శిరీశాఅనిల్, నాయకులు దాసరి స్వామి, జక్కుల మోహన్, చంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమేశ్, జిన్న రాంచంద్రారెడ్డి, కొట్టె రవీందర్, పెరుగు రాజన్న, న్యాలి రాజ్‌కుమార్, కమలమ్మ, జక్కుల కల్పన పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూడండి.. అభ్యర్థిని చూడండి

- ప్రజలు ఆలోచించండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధూకర్
- గులాబీ పార్టీలోకి యువకులు, కాంగ్రెస్ నేతల చేరిక


మంథనిలో పార్టీలో చేరిన మంథని మండలం విలోచవరం గ్రామస్తులు

మంథని/కమాన్‌పూర్ నవంబర్ 17: 'బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూడండి.. అభ్యర్థి గుణగణాలను చూడండి..మంచిచేసిన వారిని ఆదరించండి'. అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందునా కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలని, ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. మంథని రాజగృహలో మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన యువకులు, మల్హర్ మండలం ఇప్పలపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొడారి మల్లేశ్, హమాలీ సంఘం అధ్యక్షుడు పెద్ద మల్లయ్య, నాయకులు పవన్, చింటు, మహేశ్, ఓంకార్, కావటి కుమార్‌తో పాటు మరో 20 మంది బీఆర్ఎస్‌లో వీరికి పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కమాన్‌పూర్ మండలంలోని బుర్రకాయలపల్లె, శాలపల్లె, సిద్దిపల్లె, పెంచికల్‌పేట, నాగారం, రొంపికుంట, పేరపల్లి, గొల్లపల్లి, జూలపల్లి, గుండారం గ్రామంలో గురువారం పుట్ట మధూకర్ ప్రచారంలో భాగంగా సుమారు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సర్కారు అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని చెప్పారు. గతంలో ఎమ్మెల్యేగా ఎన్నో పనులు చేశానని, రెండోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కమాన్‌పూర్ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, జిల్లా నేత ఇనగంటి రామారావు ఉన్నారు.


ముస్లింలను కలిసి పలుకరిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి

గోదావరిఖని, నవంబర్ 17: నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేసిన తనను ఈ ఎన్నికల్లో ఆదరించి మరోసారి అవకాశం కల్పించాలని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ కోరారు. స్థానిక లక్ష్మీనగర్‌లో గల మసీదులో శుక్రవారం ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత పెద్దల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తెలంగాణలో ముస్లింల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో మేయర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రగతిని చూసి పట్టంగట్టండి

- కారుకు ఓటేసి 'దాసరి'ని గెలిపించండి
- జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్


జూలపల్లి : వెంకట్రావ్‌పల్లి ప్రచారంలో జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, కార్యకర్తలు

జూలపల్లి, నవంబర్ 17: బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన ప్రగతిని చూసి కేసీఆర్ సర్కారుకు పట్టంగట్టాలని జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, పనితీరును చూస్తున్న ప్రజలు మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. ఓటర్లను కలుస్తూ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కాగా తేలుకుంటలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యులు సమావేశమై బీఆర్ఎస్ కు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపీటీసీలు దండె వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు శాతళ్ల కాంతయ్య, పల్లె ప్రసాద్, కొమ్మ మల్లేశం, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, బొద్దుల సాయినాథ్, దుగ్యాల వెంకట్రావ్, మచ్చ యాదగిరి పాల్గొన్నారు.